# వైరల్ అవుతున్న కోమటిరెడ్డి కామెంట్స్

హైదరాబాద్ : కాంగ్రెస్ ఎమ్మెల్యేగా ఉన్న కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తనను మించిన నేత లేరన్న భావనలో ఉన్నట్లుంది. మంత్రి వర్గ విస్తరణపై కోమటిరెడ్డి చేసిన కామెంట్స్ ఇప్పుడు కాంగ్రెస్ లో కాక రేపుతున్నాయి. తనకు మంత్రి పదవి వస్తుందని అనుకుంటున్నానని అనడం వరకూ ఓకే కానీ, సామర్థ్యాన్ని బట్టి మంత్రులను ఎంపిక చేయాలని కోరడంలో ఆంతర్యమేంటని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రశ్నించారు. భువనగిరి పార్లమెంటు నియోజవర్గంలో జరిగిన ఎన్నికలు జరిగితే తనకు అప్పగించిన బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహించానని తలిపారు. అదే సమయంలో ప్రజల పక్షాన తాను నిలబడతానని అన్న కోమటిరెడ్డి తనకు హోం శాఖ అంటే ఇష్టమంటూ మనసులో మాటను బయటపెట్టారు. అయితే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఒక విషయం గుర్తుంచుకోవాల్సి ఉంటుంది. 2018 ఎన్నికల్లో మునుగోడు నుంచి కాంగ్రెస్ ఎమ్మెల్యేగా గెలిచి పార్టీ నాయకత్వంపై అలిగి బీజేపీలోకి వెళ్లిన కోమటిరెడ్డి తర్వాత జరిగిన ఉప ఎన్నికల్లో బీజేపీ తరుపున పోటీ చేసి ఎందుకు ఓటమి పాలయ్యారంటూ ప్రశ్నిస్తున్నారు. అంత కెపాసిటీ ఉంటే నాడు ఉప ఎన్నికల్లోనూ గెలిచేవారివిగా అంటూ కొందరు సోషల్ మీడియాలో సెటైర్లు వేస్తున్నారు. తనకు తాను తోపు అని ఊహించుకుంటే సరిపోదని, ప్రజలు ఆదరిస్తేనే ఎవరైనా ఎమ్మెల్యే అవుతారని తెలిపారు. కాంగ్రెస్ అధినాయకత్వంపై అలిగి బీజేపీ లోకి వెళ్లిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తర్వాత ఎందుకు మళ్లీ కాంగ్రెస్ లోకి వచ్చారని నిలదీస్తున్నారు. డబ్బు ఉంటేనే సరిపోతుందా? అని ఫైర్ అవుతున్నారు.. మీ సోదరుడు లాగా పార్టీని నమ్ముకుని ఉండకుండా ఎందుకు పార్టీని మార్చాల్సి వచ్చిందో చెప్పాలన్నారు. కోమటిరెడ్డి కుటుంబానికి రెండు మంత్రిపదవులు ఇవ్వడమేంటని కూడా కాంగ్రెస్ అభిమానులు ప్రశ్నిస్తున్నారు. పార్టీలు తమ ప్రయోజనాల కోసం మారేవారికి మంత్రి పదవులు ఇవ్వకూడదని కొందరు ఇప్పటికే పార్టీ నాయకత్వానికి ఫిర్యాదులు పంపినట్లు తెలిసింది. పార్టీ సిద్ధాంతాలను నమ్ముకుని, దశాబ్దాలుగా కాంగ్రెస్ జెండా మోస్తూ ఆ పార్టీ నీడలోనే కష్టాలు పాలయిన నేతలకు మాత్రవే మంత్రి పదవి ఇస్తే బాగుంటుందని, అంతే తప్ప ఎన్నికలకు ముందు పార్టీలోకి వచ్చారంటూ మంత్రి పదవులు అప్పజెపితే ఫిరాయింపులకు అధినాయకత్వమే ప్రోత్సహించినట్లవుతుందని కూడా వ్యాఖ్యానిస్తున్నారు. గడ్డం వివేక్ కు కూడా ఇదే విధానం వర్తిస్తుందని, కాంగ్రెస్ ను నమ్ముకున్న వారికే మంత్రి పదవులు ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీలో డిమాండ్ ఊపందుకుంది. మంత్రి వర్గ విస్తరణ వేళ ఇది పార్టీ హైకమాండ్ కు తలనొప్పిగా మారింది.



# బీసీ ఉచ్చులో బీజేపీ

హైదరాబాద్ : బీసీ రిజర్వేషన్ బిల్లు శాసన సభలోను, శాసన మండలిలో ఆమోదం పొందింది. ఇక బీసీ రిజర్వేషన్లు పెరగనున్నాయి. ఇప్పటి దాకా విద్య ఉద్యోగ, రాజకీయ అవకాశాల్లో బీసీలకు 29 శాతం రిజర్వేషన్లు అమల్లో ఉన్నాయి. దాన్ని పెంచుతూ తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీని కోసం రాష్ట్రవ్యాప్తంగా కుల గణన నిర్వహించింది. ఈ గణనలో 56.36 శాతం బీసీలు రాష్ట్రంలో ఉన్నట్లు తేలింది. ఈ మేరకు బీసీలకు 42 శాతానికి రిజర్వేషన్ల పెంచుతూ రేవంత్ సర్కార్ నిర్ణయం తీసుకుంది. ఆ మేరకు సంబంధింత బిల్లులకు చట్ట సభలు ఆమోద ముద్ర వేశాయి. అంటే ఇక నుంచి విద్యా సంస్థల్లో, ప్రభుత్వ నియామకాల్లో, అదే రీతిలో పంచాయతీ, మున్సిపాలిటీ, కార్పోరేషన్ వంటి స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ల ఫలాలు బీసీలకు దక్కనున్నాయి. ఇంతటితో పని పూర్తి అయినట్లు కాలేదు. కేవలం రాష్ట్ర ప్రభుత్వంలోని చట్ట సభలు బిల్లుకు ఆమోద తెలిపి కేంద్రానికి పంపనుంది. దేశంలో రిజర్వేషన్ల పెంచాలన్నా, తగ్గించాలన్నా, ఆయా కులాల జాబితాను మార్చాలన్నా రాష్ట్రాలకు అధికారం లేదు. ఈ అంశం కేంద్ర జాబితాలోది. కేంద్రమే నిర్ణయం తీసుకోవాలి. ఇక చట్ట సభల ఆమోదం పొందిన ఈ రిజర్వేషన్ల పెంపు బిల్లును రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి పంపనుంది. ఆ బిల్లును పార్లమెంట్ మూడింట రెండు వంతుల మెజార్టీతో ఆమోదించాలి. ఎందుకంటే సుప్రీంకోర్టు గతంలో ఇచ్చిన తీర్పుల ప్రకారం ఎస్సీ,ఎస్టీ, బీసీలకు ఇచ్చే రిజర్వేషన్లు 50 శాతానికి మించకూడదు. అలా మించితే రాజ్యాంగ సవరణ చేసి షెడ్యూల్ -9లో చేర్చాలి. ఈ రిజర్వేషన్లు బీసీలకు రిజర్వేషన్ పెంచి ఇస్తే ప్రస్తుతం ఎస్సీలకు 15 శాతం, ఎస్టీలకు 10 శాతం కలుపుకుంటే మొత్తం 67 శాతానికి చేరుకుంటుంది. ఇది సుప్రీం కోర్టు తీర్పులకు వ్యతిరేకం. అలా సవరణ చేయాలంటే అందుకు సరైన కారణాలు వెల్లడించారు. అందుకు తగిన గణాంక సమాచారం అందుబాటులో ఉంటే అప్పుడు తగిన కారణాలతో రిజర్వేషన్లు 50 శాతం కంటే ఎక్కువగా పెంచుకోవచ్చని సుప్రీం కోర్టు ఉత్తర్వులు ఉన్నాయి. ఈ కారణలతోనే రేవంత్ సర్కార్ బీసీ కమిషన్ ఏర్పాటు చేసి లీగల్‌గా ఎదుర్కునే రీతిలో పటిష్ఠంగానే బీసీ గణన చేపట్టింది. సమగ్ర కుటుంబ సర్వే తర్వాతనే బీసీ లెక్కలను తెల్చి చెప్పింది. ఆ తర్వాత చట్టసభల్లో ఈ బిల్లులకు ఆమోద ముద్ర పడింది. ఇక ఇప్పుడు బీసీ రిజర్వేషన్ల పెంపు బంతి కేంద్రం కోర్టులో పడేసింది. పార్లమెంట్‌లో మూడింట రెండు వంతుల మద్దతు ఇస్తే రాజ్యాంగ సవరణ వీలవుతుంది. అప్పుడే రాష్ట్రంలో పెంచిన బీసీ రిజర్వేషన్లు అమల్లోకి వస్తాయి.కాంగ్రెస్ అధికారంలోకి రాక ముందే బీసీ గణన చేపడతామని చెప్పింది. బీసీ రిజర్వేషన్లు పెంచాల్సిన అవసరం ఉందని ఆ పార్టీ ముఖ్యనేత రాహూల్ గాంధీ చెప్పారు. తెలంగాణ ఎన్నికల్లో ఇదే ప్రస్తావించారు. అందుకు అనుగుణంగా రేవంత్ సర్కార్ ఇప్పుడు బీసీ రిజర్వేషన్ల పెంపు బిల్లును ఆమోదించి కేంద్రానికి పంపింది. అయితే దేశవ్యాప్త కులగణన విషయంలో మోదీ సర్కార్ సానుకూలంగా స్పందిస్తుందా అన్నది వేచి చూడాలి. ఎందుకంటే పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో బీసీలంతా ఐక్యంగా ఉండాలని, బీసీ లెక్కలు అవసరం లేదన్న రీతిలో మోదీ నర్మగర్భంగా తన అభిప్రాయాన్ని వెల్లడించారు. ఇప్పుడు తెలంగాణలో బీసీ రిజర్వేషన్లు పెంపు బిల్లుకు ఆమోద ముద్ర వేస్తే అది కాంగ్రెస్ పార్టీకి దేశవ్యాప్తంగా ఓ అస్త్రంగా మారనుంది. తెలంగాణలో కాంగ్రెస్ ను గెలిపించినందుకు మేం బీసీలకు మేలు చేసేలా రిజర్వేషన్లు పెంచామని, పార్టీ మ్యానిఫెస్టోలో పెట్టింది చేసి చూపించామని చెప్పుకునే పరిస్థితి ఉంటుంది. అలా బీసీ ఓటు బ్యాంకు కాంగ్రెస్‌కు దగ్గరయ్యే అవకాశం లేకపోలేదు. ఇలా కాంగ్రెస్‌కు అనుకూలంగా ఉండేలా మోదీ సర్కార్ తెలంగాణ బీసీ రిజర్వేన్ల పెంపు బిల్లుకు సానుకూలంగా స్పందిస్తుందా లేదా చూడాలి.తెలంగాణ బీసీ రిజర్వేషన్ల పెంపునకు అనుకూలంగా ఎన్డీఏ ప్రభుత్వం ఆమోద ముద్ర వేస్తే తేనెతుట్ట కదిపినట్లే. ఇదే రీతిలో అన్ని రాష్ట్రాల నుంచి రిజర్వేషన్ల పెంచాలన్న డిమాండ్లు వస్తాయి. బీజేపీ పాలిత రాష్ట్రాల నుంచి ఈ సమస్య ఎదురుకావచ్చు. ఒక వేళ ఈ రిజర్వేషన్ల బిల్లుపై ఎలాంటి చర్చ లేకుండా పక్కన పెడితే బీసీ వ్యతిరేక పార్టీగా బీజేపికి తెలంగాణలోను, దేశవ్యాప్తంగా ముద్రపడే అవకాశం ఉంటుంది. ఇలాంటి డిమాండ్లే ఏపీ నుంచి, ఇతర ఎన్డీఏ భాగస్వామ్య పక్షాల నుంచి వచ్చే అవకాశం ఉంది. వారిని కాదని కేంద్రంలో బలహీనంగా ఉన్న బీజేపీ పార్టీ నిర్లయం తీసుకోలేని పరిస్థితి. ఒక వేళ తీసుకుంటే ఆ సక్సెస్ తన ఖాతాలో పడుతుందా లేక మొదటి నుంచి బీసీ రాగం వినిపించిన కాంగ్రెస్ ఖాతాలో పడుతుందా అన్న డైలమా కమలనాథుల్లో లేకపోలేదు. రానున్న రోజుల్లో ఈ బీసీ ఉచ్చు నుంచి బీజేపీ ఎలా తప్పుకుంటుందో వేచి చూడాలి. అయితే తెలంగాణలోని రాజకీయ పార్టీలను తీసుకుని ప్రధానికి కలవాలని ఇప్పటికే సీఎం రేవంత్‌రెడ్డి ఏర్పాట్లు చేస్తున్నారు. అయితే ఈ రిజర్వేషన్ల బిల్లు ఎందాక ముందుకు సాగి ఆచరణలోకి వస్తుందో మాత్రం వేచి చూడాలి.

# ఘట్‌కేసర్‌కు మారనున్న గులాబీ మీటింగ్



హైదరాబాద్ : బీఆర్ఎస్ రజతోత్సవ వేడుకల్ని వరంగల్ బదులు ఘట్‌కేసర్‌లో నిర్వహించాలని ఆ పార్టీ భావిస్తోంది. తొలుత వరంగల్‌లో నిర్వహిస్తారని ప్రచారం జరగడంతో ఈ మేరకు స్థానిక బీఆర్ఎస్ నేతలు వరంగల్ రింగ్ రోడ్డును ఆనుకుని ఉన్న దేవన్నపేట, కడిపికొండ సమీపంలోని భట్టుపల్లి స్థలాన్ని కూడా పరిశీలిస్తున్నారు.అనూహ్యంగా పార్టీ అధినేత కేసీఆర్ సభ నిర్వహణ స్థలాన్ని మార్చేందుకు నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. మేడ్చల మల్కాజ్ గిరి జిల్లా పరిధి ఘట్ కేసర్ సమీపంలో సభ నిర్వహించేందుకు నిర్ణయించినట్లు తెలిసింది. ఈ మేరకు అక్కడి బీఆర్ఎస్ పార్టీ శ్రేణులకు సభ నిర్వహణకు అనువైన స్థలాన్ని పరిశీలించాల్సిందిగా సూచించినట్లు పార్టీ నేతలు చెబుతున్నారు. సభా స్థలం మార్పుపై అధికారికంగా పార్టీ నుంచి ఎలాంటి నిర్ణయం వెలువడనప్పటికీ.. ఘట్ కేసర్ ను ఫైనల్ చేసే అవకాశం ఉందని పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది.బీఆర్ఎస్ (టీఆర్ఎస్) పార్టీ 2001 ఏప్రిల్ 27వ తేదీన ఆవిర్భవించగా.. పార్టీ ఏర్పడి 20 ఏళ్లు అవుతున్న సందర్భంగా 2021 నవంబర్ 29 దీక్ష దివస్ రోజున ‘విజయ గర్జన సభ’ పేరున భారీ బహిరంగ సభ నిర్వహించేందుకు అప్పట్లో పార్టీ సన్నాహాలు చేసింది. ఈ మేరకు వరంగల్ నగర శివారులోని దేవన్నపేట సమీపంలో ఉన్న నిరుప్ నగర్ తండా స్థలాన్ని పరిశీలించారు. మొత్తంగా 1100 ఎకరాల్లో సభ నిర్వహించేలా ప్లాన్ వేశారు.అందులో 300 ఎకరాల్లో సభా ప్రాంగణం, నాలుగు చోట్లా 800 ఎకరాల్లో వెహికిల్ పార్కింగ్ కోసమని అంచనా వేశారు. కానీ అప్పటికే ఆ చుట్టుపక్కల మొత్తం రైతులు వరి, పత్తి, తదితర పంటలు సాగు చేసుకుంటుండగా, ఆ పొలాలన్నీ చదును చేసేందుకు ప్రయత్నించారు. దీంతో అక్కడి రైతులు తీవ్రంగా వ్యతిరేకించి, ఆందోళనలు చేపట్టారు.రోడ్డెక్కి నిరసనలు చేపట్టడంతో పాటు పొలాల వద్దే మకాం ఏర్పాటు చేసుకుని తమ భూములను చదును చేయకుండా కాపలా ఉన్నారు. అప్పటి ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులు ఇలా.. ఎవరు వచ్చినా అడ్డుకుని తమ నిరసనను వెల్లగక్కారు. కాగా అప్పటికే ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత రావడం, అంతలోనే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలులోకి రావడంతో విజయ గర్జన సభను పార్టీ వాయిదా వేసుకోవాల్సి వచ్చింది.గతంలో విజయ గర్జన సభ రద్దు కాగా.. పార్టీ ఏర్పడి 25 ఏళ్లు అవుతున్న సందర్భంగా 2025 ఏప్రిల్ 27న నిర్వహించనున్న రజతోత్సవ సంబరాలను పార్టీ అధిష్టానం మరోసారి వరంగల్ నే ఎంచుకుంది. ఈ మేరకు కొద్ది రోజుల కిందట పార్టీ అధినేత కేసీఆర్ పార్టీ నేతలతో సమావేశమై వరంగల్ లో భారీ బహిరంగ సభకు ఏర్పాట్లు చేయాల్సిందిగా ఆదేశించారు. దీంతో ఆ పార్టీ నేతలు దేవన్నపేట, భట్టుపల్లి ప్రాంతాల్లోని స్థలాలను పరిశీలిస్తున్నారు.అక్కడి రైతులతో మాట్లాడి స్థలాలను వెకెట్ చేయించే ప్రయత్నాలు చేస్తున్నారు. కానీ ఇంతలోనే పార్టీ నిర్ణయం మారినట్లు తెలుస్తోంది. పార్టీ అధినేత కేసీఆర్ రజతోత్సవ సంబరాలను హైదరాబాద్ కు అతి సమీపంలో ఉన్న మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా పరిధి ఘట్ కేసర్ లో నిర్వహించేందుకు నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. ఈ మేరకు అక్కడి ఎమ్మెల్యే మల్లారెడ్డికి సమాచారం అందించినట్లు సమాచారం. సభ నిర్వహణకు స్థలం పరిశీలించాల్సిందిగా సూచించడంతో మల్లారెడ్డి ఈ మేరకు ప్రయత్నాలు మొదలుపెట్టినట్లు తెలిసింది.ఓ వైపు వరంగల్ లో సభ నిర్వహణ కోసం దేవన్నపేట సమీపంలో ప్రాంతాన్ని పరిశీలిస్తుండగా, మరో వైపు ఘట్ కేసర్ పేరు అనూహ్యంగా తెర మీదకు వచ్చింది. దీంతో సభ ఎక్కడ జరుగుతుందోననే చర్చ జరుగుతోంది. హైదరాబాద్ కు దగ్గర్లో ఉన్న ఘట్ కేసర్ లో నిర్వహిస్తారా.. లేదా గతంలో వరంగల్ విజయ గర్జన సభ క్యాన్సిల్ అయ్యింది కాబట్టి వరంగల్ లోనే నిర్వహిస్తారా అనేది హాట్ టాపిక్ గా మారింది.కాగా రెండు, మూడు చోట్ల స్థలాన్ని పరిశీలించి, ఎక్కడ అనుకూలంగా ఉంటే అక్కడే సభ నిర్వహించే అవకాశం ఉంటుందని పార్టీ నాయకులు అంటున్నారు. కాగా సభ నిర్వహణ స్థలం మార్పుపై అధికారికంగా గులాబీ పార్టీ నాయకులు ఇంతవరకు స్పందించకపోవడంతో వరంగల్ లోనే సభ ఉంటుందని స్థానిక నాయకులు చెబుతున్నారు. మరి పార్టీ అధినేత సభ నిర్వహణపై ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో.. ఏ స్థలాన్ని ఫైనల్ చేస్తారో చూడాలి.

# ఆన్ లైన్ బెట్టింగ్స్ నియంత్రణకు చట్టం

విజయవాడ : వాట్సాప్ గవర్నెన్స్ తో ఎన్నో ప్రభుత్వ సేవలు ప్రజలకు అందిస్తున్న ఏపీ ప్రభుత్వం ఆన్‌లైన్ బెట్టింగ్ నేరాలపై ఫోకస్ చేసింది. ఆన్లైన్ బెట్టింగ్ ను ఆపేందుకు ప్రత్యేక చట్టం తీసుకురావాలని ఏపీ సీఎం చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారు. ఆన్‌లైన్ బెట్టింగ్స్, క్రికెట్ బెట్టింగ్స్ ద్వారా ఒక్కరి జీవితం కాదు కుటుంబాలు సైతం నాశనం అవుతున్నాయని వీటికి చెక్ పెట్టాలంటే బెట్టింగ్ యాప్‌లపై ప్రత్యేక చట్టం అవసరమని చంద్రబాబు అన్నారు. ఏపీ సీఎం చంద్రబాబు కలెక్టర్లతో రెండు రోజులపాటు నిర్వహిస్తున్న మూడో సమావేశం మంగళవారం ప్రారంభమైంది. రాష్ట్రంలో శాంతి భద్రతలు సహా పలు అంశాలపై చర్చించారు. రాష్ట్రంలో నేరాలకు అడ్డుకట్ట వేయాలని, లేకపోతే ప్రభుత్వ విశ్వసనీయతపై ప్రశ్నలు తలెత్తుతాయని ఉన్నతాధికారులకు సూచించారు. ‘ఏపీలో ఇతర నేరాలు క్రమంగా తగ్గుతున్నా.. ఆర్థిక నేరాలు మాత్రం పెరిగాయి. కూటమి ప్రభుత్వం ఏర్పాటయ్యాక గంజాయి సాగు తగ్గింది. ఎక్కడైనా గంజాయి వినియోగం కనిపిస్తే కఠిన చర్యలు తీసుకోండి. టెక్నాలజీ వినియోగం పెంచడం ద్వారా సైబర్ నేరాలు, ఆన్‌లైన్ బెట్టింగ్స్ లాంటి వాటికి చెక్ పెట్టాలి. సెలబ్రిటీలు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్లు ప్రమోట్ చేస్తున్న ఆన్లైన్ బెట్టింగ్ యాప్స్ కు అడ్డుకట్ట వేయాలంటే ఏపీలో ప్రత్యేక చట్టం అవసరం. గేమింగ్ బెట్టింగ్, క్రికెట్, ఐపీఎల్ బెట్టింగ్, ఆన్లైన్ గ్యాంబ్లింగ్‌ను సైతం అరికట్టేలా బెట్టింగ్ యాక్ట్ చేయవలసిన అవసరం ఉంది. నేరస్తులు రోజు రోజుకు తెలివితేరిపోతున్నారు. సాక్షాలు దొరకకుండా తప్పులు చేసేది కొందరైతే, వాటిని వేరే వారిపై మోపేవారు మరికొందరు. మాజీమంత్రి వివేకానంద రెడ్డి హత్య కేసు ను ఉదాహరణగా పేర్కొన్నారు. నేరాలు నియంత్రణలో టెక్నాలజీ వినియోగం బాగా పెరగాలి. టెక్నాలజీ ఉపయోగించి సైబర్ నేరాలను నియంత్రించాలి.

# బొలివియాలోనూ... నిత్యానందుడి ఆరాచకాలు



హైదరాబాద్ : కైలాస దేశాన్ని సృష్టించడం ద్వారా ప్రపంచం మొత్తాన్ని ఆశ్చర్యపరిచిన స్వయం ప్రకటిత సన్యాసి నిత్యానంద మరోసారి వార్తల్లో నిలిచారు. నిత్యానంద ఇప్పుడు కైలాస సరిహద్దులను విస్తరించాలనుకుంటున్నాడని చెబుతున్నారు. ఇందుకోసం దక్షిణ అమెరికాలోని బొలీవియాపై దాడి చేశారు. నిత్యానంద తన శిష్యులతో కలిసి అక్కడ 4.8 లక్షల హెక్టార్ల భూమిని ఆక్రమించారు. ఈ సమాచారం అందిన వెంటనే, భారతదేశం నుండి బొలీవియా వరకు ప్రభుత్వాలు కార్యాచరణలోకి దిగాయి.నిత్యానంద తోపాటు అతని శిష్యులు మొదట బొలీవియాలోని గిరిజనుల భూమిని మోసపూరితంగా కొనుగోలు చేశారు. భూమిని కొనుగోలు చేసిన తర్వాత, నిత్యానంద దానిని కైలాస విస్తరణగా ప్రకటించడానికి ప్రయత్నించాడు. కానీ అంతకు ముందే భూమి కొనుగోలు వార్త మీడియాకు లీక్ అయింది. నిత్యానంద, ఆయన శిష్యులు కలిసి బొలీవియాలోని 4 లక్షల 80 వేల ఎకరాల ప్రభుత్వ భూమిని తమ పేర్లపైకి మార్చుకున్నారని ఆరోపించారు. ఈ భూమిని 1000 సంవత్సరాలకు లీజుకు తీసుకున్నట్లు పత్రాలు సృష్టించుకున్నారు. భూమికి లీజు మొత్తం సంవత్సరానికి రూ. 8.96 లక్షలు, నెలవారీ మొత్తం రూ. 74,667, రోజువారీ మొత్తం రూ. 2,455 గా ప్రతిపాదించారు.ఈ మేరకు బొలీవియా విదేశాంగ మంత్రిత్వ శాఖ ఒక ప్రకటన విడుదల చేస్తూ, బొలీవియా “యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ కౌలాస” అని పిలువబడే దేశంతో దౌత్య సంబంధాలను కొనసాగించడం లేదని, ఎందుకంటే అంతర్జాతీయ సమాజంలో మరే ఇతర దేశం కూడా వారిని ఒక దేశంగా గుర్తించలేదని పేర్కొంది. అంతర్జాతీయ కథనాల ప్రకారం, కైలాస ప్రతినిధులు భూమిని స్వాధీనం చేసుకోవడానికి బొలీవియాలో చాలా నెలలుగా ఉన్నారు. ఆ భూమిని స్వాధీనం చేసుకోవడానికి స్థానిక నాయకుల సహాయం తీసుకున్నారు. ఒప్పందం ఖరారైన తర్వాత, నిత్యానంద బృందం ప్రజల నుండి ఒప్పందంపై సంతకం చేయించుకుంది.అయితే, ఈ వార్త వెంటనే స్థానిక మీడియాకు లీక్ అయింది. మీడియాలో వార్తలు వచ్చిన తర్వాత, నిత్యానంద, అతని శిష్యులు స్థానిక జర్నలిస్టులను బెదిరించారని, అయతే ప్రభుత్వంపై ఒత్తిడి పెరిగినప్పుడు, నిత్యానంద ఒప్పందాన్ని పూర్తిగా రద్దు చేసిందని చెబుతున్నారు.2019 నుండి భారతదేశం నుండి పరారీలో ఉన్నాడు. అతనిపై అనేక తీవ్రమైన ఆరోపణలు ఉన్నాయి. దేశం విడిచి పారిపోయిన నిత్యానంద కైలాస అనే నకిలీ దేశాన్ని స్థాపించారు. దానికి సొంత కరెన్సీ, రాజ్యాంగం ఉందని చెప్పుకుంటున్నారు. 2010 సంవత్సరంలో, నిత్యానందకు సంబంధించిన ఒక అశ్లీల సీడీ బయటకు వచ్చింది. దాని కారణంగా అరెస్టు కూడా చేశారు పోలీసులు. 2012లో నిత్యానందపై అత్యాచారం కేసులు నమోదయ్యాయి. 2019లో, ఇద్దరు బాలికలను కిడ్నాప్ చేసి బందీగా ఉంచినందుకు నిత్యానందపై కేసు నమోదైంది. ఇక తర్వాత నుంచి తప్పించుకుని తిరుగుతున్నాడు. నిత్యానంద దేశం విడిచి పారిపోవడం వల్ల అతనిపై ఎటువంటి చర్యలు తీసుకోలేకపోయారు భారతీయ పోలీసులు.

# ఇఫ్తార్ విందులు కాదు-ముస్లిం మైనార్టీ హక్కులు కాపాడండి

## - వక్స్ సవరణ బిల్లును వ్యతిరేకిస్తూ ఏపీ అసెంబ్లీలో తీర్మానించండి

## - షేక్ సైదా ఏపీసీసీ అధికార ప్రతినిధి

బద్వేలు : దేశంలో 20 శాతం పైగా ఉన్న ముస్లిం మైనార్టీ హక్కులను కాలరాస్తూ గత పది సంవత్సరాలుగా దేశంలో పాలన చేస్తున్న బిజెపి కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న ముస్లిం వ్యతిరేక చర్యలను ఖండించవలసిన సమయం ఆసన్నమైందని పవిత్ర రంజాన్ మాసంలో వక్ఫ్ సవరణ బిల్లును పార్లమెంటు ఉభయ సభల్లో ఆమోదం కాకుండా తిరస్కరించ వలసి ఉన్నదని,అలాగే రాష్ట్ర శాసనసభలో వక్ఫ్ సవరణ బిల్లును వ్యతిరేకిస్తూ తీర్మానం చేయాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తుందని నేడు విజయవాడ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఆంధ్ర తన భవన్లో జరిగిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి షేక్ సైదా అన్నారు. ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేసి ముస్లింలు పట్ల ప్రేమ చూపిస్తూ మరోపక్క బీజేపీ ప్రవేశపెట్టిన ముస్లిం నల్ల చట్టాలకు జై కొట్టడం ఏ మాత్రం సమర్ధనియం కాదని ఆయన నిశితంగా విమర్శించారు. బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందును ఆ రాష్ట్ర ముస్లిం సంఘాలు ప్రజాస్వామ్యవాదులు లౌకికవాదులు హాజరుకాకుండా బహిష్కరించాలని అలాగే దేశవ్యాప్తంగా ముస్లిం సోదరులు ప్రజాస్వామ్య వాదులు గత కొంత కాలంగా వక్ఫ్ సవరణ బిల్లును వ్యతిరేకిస్తూ ఆందోళన చేస్తున్నా, బిజెపి మంకు పట్టుతో ముస్లిం మైనార్టీలపై విద్వేషం వెళ్లగకుతుందని నిశితంగా విమర్శించారు. కోట్లాది రూపాయలు విలువైన వక్ఫ్ ఆస్తులను అంబానీలకు కట్టబెట్టేందుకు కేంద్రం కుట్ర పన్నుతున్నదాని ఆయన తీవ్రంగా విమర్శించారు. వక్ఫ్ కమిటీలలో అన్య మతస్తులను ఏ విధంగా నియమిస్తారని ఆయన ప్రశ్నించారు. తిరుపతి, శ్రీశైలం, కనకదుర్గమ్మ దేవాలయ పాలకవర్గాలలో అన్యమతస్తులను రాష్ట్ర ప్రభుత్వ నియమిస్తుందా? అని షేక్ సైదా ప్రశ్నించారు. ఇఫ్తార్ విందులను ముస్లిం మైనార్టీ సంఘాలు లౌకికవాదులు ప్రజాస్వామిక వాదులు బహిష్కరించాలని ఆయన కోరారు. దేశంలో కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, లోక్సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ గారి ఆధ్వర్యంలో అన్ని రాజకీయ పక్షాలను కూడగట్టి బిజెపి నాయకత్వంలోని ఎన్డీఏ కూటమి చేస్తున్న ప్రజాస్వామ్య వ్యతిరేక చర్యలను ఎండ గట్టు తూ కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు వెలుపల బయట పెద్ద ఎత్తున పోరాడుతుందని, అలాగే రాష్ట్రంలో వైఎస్ షర్మిల రెడ్డి గారి సారధ్యంలో కాంగ్రెస్ పార్టీ ఎన్డీఏ కూటమి అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తుందని సైదా అన్నారు. రాష్ట్ర మైనార్టీ డిపార్ట్మెంట్ అబ్జర్వర్ షేక్ బాజీ మాట్లాడుతూ దేశంలో మోడీ, అమిత్ షా విధ్వంసకర ఆలోచన విధానంతో ముస్లింలను అణగదొక్కేందుకు పెద్ద ఎత్తున కుట్ర పన్నుతున్నారని రాష్ట్రంలో బిజెపి అంటే బాబు, జగన్, పవన్ అని ఆయన ఎద్దేవా చేశారు వక్ఫ్ సవరణ బిల్లును వ్యతిరేకించాలని అలాగే రాష్ట్రంలో హజ్ కెళ్లే యాత్రికుల కోసం ఏర్పాటుచేసిన విజయవాడ విమానాశ్రయంలో ఎంబార్కుషన్ సెంటర్ ను ఎత్తివేయడం సమంజసం కాదని ఆయన తీవ్రంగా విమర్శించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి షేక్ కుర్షిదా , ఏపీ సి సి రాష్ట్ర మాజీ అధికార ప్రతినిధి ఎండీహెచ్ఎస్ బేగ్, ఏఐసీసీ మాజీ సభ్యులు సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ బషీర్, విజయవాడ సిటీ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు షేక్ ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

# ఫాస్టర్ మృతిపై విచారణ

విజయవాడ : ప్రముఖ క్రైస్తవ మత ప్రబోధకుడు పాస్టర్ ప్రవీణ్ పగడాల అనుమానాస్పద మృతి ఏపీలో దుమారం రేపుతోంది. ప్రవీణ్ పగడాల మృతిపై క్రైస్తవ సంఘాలు, పాస్టర్లు భగ్గుమంటున్నారు. రాజమండ్రికి చేరుకుని పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. ఈ క్రమంలో ఏపీ సీఎం చంద్రబాబు పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతిపై విచారం వ్యక్తం చేశారు. ప్రవీణ్ కుమార్ మృతిపై అన్ని కోణాల్లో దర్యాప్తు జరపాలని ఆదేశించారు. పాస్టర్ అనుమానాస్పద మృతిపై డీజీపీ హరీష్ కుమార్ గుప్తాతో ఏపీ సీఎం చంద్రబాబు మాట్లాడారు. దర్యాప్తు చేపట్టి నిందితులను అరెస్ట్ చేయాలని ఆదేశించారు. చాగల్లులో జరిగే క్రైస్తవ సభలకు హాజరయ్యేందుకు పాస్టర్ ప్రవీణ్ రాత్రి బైకు మీద రాజమండ్రి వస్తుండగా ఈ ఘటన చోటు చేసుకుంది. పాస్టర్ ప్రవీణ్ పగడల మృతి కేసులో ఆరోపణలపై హోంమంత్రి అనిత స్పందించారు. తూర్పు గోదావరి జిల్లా ఎస్పీ డి.నరసింహ కిశోర్‌కు ఫోన్ చేసి పాస్టర్ అనుమానాస్పద మృతిపై ఆరా తీశారు. పాస్టర్ ప్రవీణ్ పగడాల మరణంపై హోంమంత్రి అనిత సమగ్ర విచారణకు ఆదేశించారు. పాస్టర్ ప్రవీణ్ పగడాలకు ప్రమాదం జరిగిన సమీపంలోని సీసీటీవీ ఫుటేజీలు సేకరించి, అసలేం జరిగిందో పరిశీలించాలని హోంమంత్రి ఆదేశించారు. క్రైస్తవ సంఘాలు కోరిన మేరకు పోస్టుమార్టం ప్రక్రియ వీడియో రికార్డింగ్ చేసినట్లు హోంమంత్రికి ఎస్పీ తెలిపారు. పాస్టర్ పగడాల ప్రవీణ్ హఠాన్మరణం మంత్రి నారా లోకేష్ నుగ్భ్రాంతికి గురి చేసింది. ఆయన ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలిపారు.

# మాట నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

## - కూటమి ప్రభుత్వంలోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం

### - బద్వేలు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు ప్రముఖ కాంట్రాక్టర్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి

బద్వేలు : నేటికి కూటమి ప్రబుత్వం ఏర్పాటు అయ్యి 275 రోజులు. పూర్తి అయిన శుభ సందర్భంగా మన ముఖ్య మంత్రి నారా చంద్ర బాబు నాయుడు ప్రజాగలం నందు చెప్పిన మాట ప్రకారం ప్రబుత్వం ఏర్పాటు చేసిన వెంటనే లాండ్ టైటిల్ యాక్ష రద్దు -పై సంతకం చేసినారు నేడు అసెంబ్లీ లో హైకోర్టు బెంచి ఏర్పాటు చేయుటక న్యాయ శాఖ మంత్రి వర్యులు ఫరూక్ గారు తీర్నానాన్ని ప్రవేశ పెట్టగా మన ముఖ్య మంత్రి నారా చంద్ర బాబు చొరవతో శాసన సభ్యుల అంగీకారంతో మరీ ముఖ్యముగా రాయలసీమ కొనసీమ సభ్యుల అంగీకారంతో కర్నూలు నందు హైకోర్టు బెంచి ఏర్పాటుకు శాసనసభ ఆమోదంపట్ల బద్వేలు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ప్రముఖ కాంట్రాక్టర్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి హర్షం ప్రకటించారు . నాటి శ్రీబాగ్ ఒడంబడిక ప్రకారము కర్నూలు నందు రాజదాని గాని హైకోర్టు గాని ఏర్పాటు చేయుటకు తీర్మానం అయినది కాని కర్నూలు నందు రాజ దాని ఏర్పాటు చేసినను అది మూనాళ్ళ ముచ్చటగా ఆంధ్ర ప్రదేశ్ విప్పటు చేసుకున్న మనం హైకోర్టును హైదరాబాదుకు తేరలలించటమైనది ఆనాటి నుంచి ఈ నాటి వరకు రాయల సీమలో హైకోర్టు ఏర్పాటు చేయుటకు న్యాయ్యవాదులు అనేక పోరాటాలు చేయడమైనది.

గత ప్రభుత్వం కర్నూలులో హైకోర్టు రాజదానిగా. ఏర్పాటు చేస్తామని చెప్పి వారి రాజకీయ స్వలాబం చూసుకున్నారు హైకోర్టు ఒకే చోట ఉండడం ఉత్తమము అని ప్రజలకు న్యాయస్థానాలు అందుబాటులో ఉంచి త్వర తగతిన న్యాయం పొందుటకు నేడు కూటమి ప్రభుత్వం నారా చంద్ర బాబు నాయకత్వం తో మన రాయలసీమ వాసుల కలను నెరవేరుస్తూ ఈనాడు కర్నూలు నందు హైకోర్టు బెంచి ఏర్పాటు చేయట అభినందనీయ విషయం అని ప్రభుతం ఏర్పాటు అయినప్పట్టనండి రాష్ట అభివృద్ధి ప్రజా సంక్షేమం కోసం కష్టపడుతున్నట్లు మంచూరు సూర్యనారాయణ రెడ్డి తెలిపారు.



# కోర్టు బార్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక

హయత్ నగర్ ,మార్చి 27 (ప్రజా కలం):-

రంగారెడ్డి జిల్లా హయత్ నగర్ లోని కోర్టు బార్ అసోసియేషన్ నూతన కమిటీని గురువారం బ్యాలెట్ పద్ధతిలో తమ ఓటు హక్కును వినియోగించుకొన్నారు. హయత్ నగర్ బార్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నికలో మొత్తం ఓటర్లు 91 మంది ఉండగా అందులో 88 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకొని ఎన్నికల్లో పాల్గొనడం జరిగింది.. ఈ మేరకు కోర్టు ప్రాంగణంలో అడ్వకేట్లు బార్ అసోసియేషన్ కమిటీ హాల్ నందు తమ ఓటు హక్కును వినియోచ్చుకుని తమ గెలుపు సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేకంగా ధన్యవాదములు తెలిపారు, ఈ ఎన్నికలను ప్రత్యేక అధికారి పర్యవేక్షణ లో కమిటీని ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. ఈ ఎన్నికలల్లో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గా ప్రభాకర్ , వైస్ ప్రెసిడెంట్ గా సతీష్, జనరల్ సెక్రెటరీగా నరేష్ , జాయింట్ సెక్రటరీగా అంజయ్య , లైబ్రరీ సెక్రెటరీ గా సైదులు,ట్రెజరర్ గా ఈశ్వర్,స్పోర్ట్స్ అండ్ కల్చర్ సెక్రటరీగా రాజేష్, మహిళా ప్రతినిధి గా సుమలత,ఈసీ మెంబర్లుగా గోపి శంకర్,జయసుధ దేవి, మేఘన, పద్మ, సాయి కృష్ణ, సాంబ శివుడుతో పాటు, శృతి ఎన్నికయ్యారు. నూతన కమిటీ సభ్యులను తోటి న్యాయవాదులు ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు.

# భాగ్యనగరం నుండి భద్రాచలం వరకు పాదయాత్ర

కర్మాన్ ఘాట్, మార్చి 27(ప్రజా కలం)

తెలంగాణ రాష్ట్ర సగర సంఘం యువజన అధ్యక్షుడు మర్క సురేష్ సగర శ్రీ సీతారాముల స్వామి వారికి పట్టు వస్త్రాలను తలంబ్రాలను సమర్పించే కార్యక్రమం పాదయాత్ర ద్వారా హైదరాబాదులోని శ్రీ కర్మాన్ఘాట్ హనుమాన్ ఆలయం నుంచి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర బిజెపి ఓబీసీ మోర్చా అధికారి ప్రతినిధి , మీడియా ఇన్చార్జ్ బి.బి.ఆర్ వేణు తెలంగాణ రాష్ట్ర సగర యువజన సంఘం అధ్యక్షుడు,మర్క సురేష్ సగర భద్రాచలం శ్రీ సీతారాముల వారికి పట్టు వస్త్రాలను, తలంబ్రాలను సమర్పించే కార్యక్రమం పాదయాత్ర ద్వారా హైదరాబాదులోని శ్రీ కర్మనఘట్ హనుమాన్ ఆలయం నుంచి ప్రారంభించారు. ఈ పవిత్ర కార్యక్రమం సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ సాంప్రదాయ కార్యక్రమం యువతకు భక్తి పట్ల నిబద్ధతను మరియు హైందవ సాంస్కృతిక వారసత్వం రాబోయే తరాలకు మన సాంప్రదాయాల పట్ల గౌరవాన్ని ప్రతిబింబిస్తుందని ఇలాంటి కార్యక్రమంలో పాల్గొనడం తనకు చాలా సంతోషం ఇస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సగర సంఘం రాష్ట్ర నాయకులు సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు శేఖర్ సగర ప్రధాన కార్యదర్శి సత్యం సగర, గౌరవ అధ్యక్షులు ముత్యాల హరికిషన్ సగర, రాష్ట్ర ఉపాధ్యక్షుడు, బిజెపి నాయకుడు పెద్దబుద్దుల సతీష్ సగర, జాతీయ ఉపాధ్యక్షులు ఉదయ సగర మహిళా రాష్ట్ర అధ్యక్షులు గాండ్ల స్రవంతి సగర మహిళా కమిటీ తదితరులు పాల్గొన్నారు.






# మోడీ అప్రజాస్వామిక విధానంపై కాంగ్రెస్ పోరు

- రాజ్యాంగంపై బీజేపీ దాడి చేస్తోంది
- జైబాపు, జైభీమ్, జైసంవిధాన్ కార్యక్రమ ఇన్చార్జి వినోద్
- ప్రతీ ఇంటికీ జైబాపు, జైభీమ్ నినాదం తీసుకెళ్తాం కేఎల్ఆర్
- ఏప్రిల్ 2 నుంచి పల్లెపల్లెన జైసంవిధాన్ అభియాన్

మహేశ్వరం, మార్చి 27 (ప్రజా కలం ప్రతినిధి)

దేశంలో ప్రధాని నరేంద్రమోడీ పాలన అప్రజాస్వామికంగా కొనసాగుతుందని జైబాపు, జైభీమ్, జైసంవిధాన్ కార్యక్రమ ఇన్చార్జి వినోద్ అన్నారు. తుక్కుగూడ కాంగ్రెస్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో వినోద్ మాట్లాడారు. భారత రాజ్యాంగం, అంబేద్కర్ గారిపై హోంమంత్రి అమిత్ షా సహా బీజేపీ చేస్తున్న అంతర్గత దాడి, దేశాన్ని ముక్కలు చేసే కుట్రపై కాంగ్రెస్ అగ్రనాయకత్వం దేశవ్యాప్తంగా ఓ ఉద్యమాన్ని చేపట్టిందని వినోద్ చెప్పారు. అంతకు ముందు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ కులగణన చేసి తెలంగాణలో రాజ్యాంగం ప్రకారం రిజర్వేషన్లు కల్పించి సీఎం రేవంత్ రెడ్డి గారు దేశానికి ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. రాజ్యాంగం కల్పించిన అన్ని రాజకీయ అవకాశాలు ప్రతీ ఒక్కరికీ దక్కేలా కృషి చేస్తానని కేఎల్ఆర్ హామీ ఇచ్చారు. స్వాతంత్ర్య పితామహుడు గాంధీజీని, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గారిని దేశం మరిచిపోయేలా బీజేపీ, ఆర్ఎస్ఎస్ కుట్రలు చేస్తుందని లక్ష్మారెడ్డి ఆరోపించారు. ఇటీవల హత్య చేయబడ్డ కాంగ్రెస్



సీనియర్ నాయకులు, అడ్వకేట్ ఇజ్రాయిల్ ఆత్మకు శాంతి చేకూరాలని సమావేశంలో మౌనం పాటించారు కాంగ్రెస్ నేతలు.

ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ ఛైర్ పర్సన్ తీగల అనితారెడ్డి, సీనియర్ నాయకులు దేపభాస్కర్ రెడ్డి, మాజీ మేయర్ పారిజాత నర్సింహారెడ్డి, మార్కెట్ కమిటీ ఛైర్మన్ కృష్ణానాయక్, ఏనుగు జంగారెడ్డి, జేఏసీ ఛైర్మన్ రఘుపతి, వైఎస్ ఛైర్మన్ చాకలి యాదయ్య, డైరెక్టర్లు గోవర్ధన్ రెడ్డి, మధుసూదన్ రావు, శివగళ్ల యాదయ్య, నాగేందర్ రెడ్డి, సుభాన్ యాదవ్, ఎస్సీ సెల్ నరసింహ, శ్రీధర్, బోయిన శంకర్ యాదవ్, పున్నా గణేష్, భాస్కర్ రెడ్డి, గోపాల్ రెడ్డి, అమరేందర్ రెడ్డి, బాల్ రెడ్డి, సరికొండ జగన్, పాండు సహా కాంగ్రెస్ నాయకులు, మహిళ నేతలు పాల్గొన్నారు.

# ప్రభు సన్నిధిలో పాస్టర్ ప్రవీణ్

## అశ్రునయనాల మధ్య భూస్థాపన తరలి వచ్చిన క్రైస్తవ లోకం

కంటోన్మెంట్ మార్చ్ 27 ప్రజా కలం ప్రతినిధి

పాస్టర్ ప్రవీణ్ పగడాల భూలోకాన్ని వీడి ప్రభుత్ సన్నిధిలో సేద తీరాడు. భూమిపై తన కార్యముల ముగించుకొని తిరిగే తండ్రి యొద్దకు వెళ్లాడని క్రైస్తవ సమాజం చెప్పుకొచ్చింది. సత్యాన్ని సత్యముగా ప్రజల్లోకి వివరించి కొద్దిమంది దుర్మార్గులు తనపై హత్య చేశారని క్రైస్తవ లోకం ఆరోపించింది. అర్ధరాత్రి తనను హతమార్చి రోడ్డు పక్కనే తన వాహనం కింద పడేసారని ఆరోపణలు. కాగా ఈ ఉదంతంపై పూర్తిస్థాయిలో దర్యాప్తు చేపట్టి ప్రవీణ్ పగడాలకు క్రైస్తవ సమాజానికి న్యాయం చేయాలని తెలుగు రాష్ట్రాల క్రైస్తవులు ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. వ్యక్తులను టార్గెట్ చేసి ఇలా కక్ష సాధింపు చర్యలు చేపట్టడం సరి అయినది కాదని వెల్లడించారు. మనిషిని మనిషిగా చూడలేని ఈ సమాజంను తీవ్రంగా వ్యతిరేకించిన ప్రవీణ్ పగడాల ప్రజలను చైతన్యం చేసేందుకు తన గొంతును వినిపించాడు. రాజమహేంద్రవరంలో చోటు చేసుకున్న ఈ సంఘటన తెలుగు రాష్ట్రాల్లోని సంచలంగా మారింది ఈ అంశాన్ని ఆ ప్రభుత్వం సీరియస్ గా స్వీకరించి న్యాయం చేయాలని డిమాండ్ తెరమీదికి వచ్చింది. ప్రవీణ్ ప్రగడాల పార్థివదేహానికి రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం పూర్తిచేసి సికింద్రాబాద్కు తరలించారు. సెంటినరీ బాప్టిస్ట్ చర్చిలో ప్రజల సందర్శనార్థం ఏర్పాటు చేయగా క్రైస్తవులు పలువురు పాస్టర్లు బిషప్ లు నివాళులు అర్పించారు. అనంతరం పార్థివ దేహాన్ని పెరేడ్ గ్రౌండ్ పక్కనే ఉన్న సమాధుల తోటలకు తరలించి భూస్థాపన కార్యక్రమాన్ని పూర్తి చేశారు.

**తిరుమలగిరిలోనే ప్రవీణ్ పగడాల నివాసం**

సికింద్రాబాద్ తిరుమలగిరి



సమీపంలోని SBH కాలనీలో ప్రవీణ్ పగడాల నివాసం ఉంటున్నట్లు తెలిపారు. పరిచర్య నిమిత్తం రాజు మంత్రి వెళ్లిన ఆయన తన సొంత వాహనం ద్వారా ప్రయాణం చేసేందుకు ఇష్టపడి బుల్లెట్టుపై వెళ్తున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. పద్యంలోనే కొద్ది మంది తనపై హత్యకు పాల్పడినట్లుగా సంఘటన స్థలంను పరిశీలిస్తే తెలుస్తుందని స్థానికులు వెల్లడించారు. ప్రవీణ్ పగడాలకు భార్య ఇద్దరు కూతుర్లు తల్లి ఉంది. వారి పోషణ కూడా తానే చూసుకుంటున్నారు. అంతేకాకుండా తన సేవ పరిచర్య లో భాగంగా పలువురు బాలికలను దత్తత తీసుకొని చదివిస్తున్నట్లు కుటుంబ సభ్యులు స్పష్టం చేశారు. అమెరికాలో ఎం బీ ఏ చేసిన ఆయన హైదరాబాద్ కు వచ్చి సాఫ్ట్వేర్ కంపెనీలు నిర్వహిస్తూ పరిచర్యలో ముందుకు సాగుతున్నారు. ఇంతలోనే ఈ దుర్ఘటన చోటు చేసుకోవడంతో అటు కుటుంబ సభ్యులు ఇటు తాను దత్తత తీసుకున్న బాలికల పోషణ ఎవరు చూసుకుంటారు అని చెప్పి ఆందోళన వ్యక్తం అవుతుంది.

**ఇది ముమ్మాటికీ హత్యే!**

పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతి పై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. తాను ప్రయాణం చేస్తున్నా వాహనం హెడ్లైట్ వెలగకపోవడం, తాను క్యారీ చేస్తున్న బ్యాగ్ లేకపోవడం, తనపై దాడి జరిగిన తీరును చూసి ఇది ముమ్మాటికి హత్య అని స్థానికులు చెబుతున్నారు. ముఖంపై దారుణమైన గాయాలు దాడికి గురైనట్లు కనిపిస్తుంటే, తాను ధరించిన హెల్మెట్ కి ఏమాత్రం దెబ్బ తినకపోవడం అనేక అనుమానాలకు దారితీస్తుంది. తానుప్రయాణిస్తున్న వాహనం తనపై పడిపోయి ఉండడం కూడా ప్రశ్నార్థకంగా మారింది. ఇది హత్యాని స్థానికులు ముక్తంగా చెబుతుంటే, పోలీసులు పూర్తిస్థాయిలో దర్యాప్తు చేపట్టి విచారణ చేసి నిజాలను వెలుగులోకి తీసుకురావాలని క్రైస్తవ లోకం డిమాండ్ చేస్తుంది. ప్రభుత్వాలపై నమ్మకం ఉంది అని క్రైస్తవులు చెప్పుకొచ్చారు. తమకు న్యాయం జరుగుతుందని ఆత్మవిశ్వాసంతో ఎదురుచూస్తున్నారు. పాస్టర్ ప్రవీణ్ పగడాల మరణం క్రైస్తవ లోకానికి తీరని లోటని క్రీస్తును నమ్మిన ప్రతి ఒక్కరూ వెల్లడించడం గమనహర్హం. అంతేకాకుండా మరికొద్ది మందిని కూడా టార్గెట్ చేశామని హెచ్చరికలు చేస్తూ వారికి కూడా ఇదే గతి తప్పదని చెబుతున్న హెచ్చరికలు వెలుగు చూస్తున్నాయి. ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకుంటుంది క్రైస్తవులకు న్యాయం చేస్తుందా లేదా అన్నది భవిష్యత్తులో తేలనుండి





# యువత వ్యాపార రంగాల్లో రాణించాలి

నాగోల్, మార్చి27(ప్రజాకలం)

యువత వ్యాపార రంగాలలో రాణించాలని నాగోల్ కార్పొరేటర్ చింతల అరుణ, ఆర్కే పురం కార్పొరేటర్ రాధ మేడ్చల్, బాలానగర్ ఎస్ఓటి డీసీపీ శ్రీనివాస్ గుప్త అన్నారు. ఈ సందర్భంగా వారు నాగోల్ డివిజన్ బండ్లగూడ పరిధిలోని ఇంద్రప్రస్థ కాలనీ మెయిన్ రోడ్ లో ఏర్పాటుచేసిన పంచముఖి బాలాజీ దాబాని ముఖ్య అతిథులుగా విచ్చేసి ప్రారంభించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ... యువత కేవలం ఉద్యోగాల పైననే దృష్టి పెట్టకుండా వ్యాపారంగంలోకి



వచ్చి రాణించాలని సూచించారు. దాబాను ఏర్పాటు చేసిన సునీల్, భవాన్ లను వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కుటుంబ సభ్యులు బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.



# కార్డినల్ డాక్టర్ పూల ఆంథోనీ తో ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ భేటీ

కంటోన్మెంట్:మార్చ్27 ప్రజాకలం ప్రతినిధి:

కాంగ్రెస్ పార్టీ నుంచి ఎమ్మెల్సీ గా పదవి బాధ్యతలు చేపట్టిన అద్దంకి దయాకర్ తొలిసారిగా క్యాతలిక్ కార్డినల్ డాక్టర్ పూల ఆంథోనీతో భేటీ అయ్యారు. సికింద్రాబాద్ లోని ఆయన నివాసంకు వెళ్లి మర్యాద పూర్వకంగా కలిశారు. ఆయన ఆశీర్వాదము తీసుకొన్నారు. ఈ కార్యక్రమలో కాంగ్రెస్ నేతలు, క్రైస్తవ నాయకు రాయ్డెన్ రోచ్, మైఖేల్ అబ్రహం, రేమండ్ హార్వుడ్, హ్యారీ, నరేష్ అరుణ్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# పేద ప్రజలపై వేసిన ఇంటి పన్నుల భారం వెంటనే తగ్గించాలి

## మొదటిరోజు రిలే నిరాహార దీక్ష విజయవంతం

## బీజేపీ పార్టీ అధ్యక్షులు పసునూరి బిక్షపతి చారి : తులసి ముఖేష్ ముదిరాజ్

బాలాపూర్, మార్చి 27 (ప్రజా కలం ప్రతినిధి)

పేద ప్రజలపై వేసిన ఇంటి పన్నుల భారం వెంటనే తగ్గించాలని బీజేపీ పార్టీ అధ్యక్షులు పసునూరి బిక్షపతి చారి,తులసి ముఖేష్ ముదిరాజ్ కోరారు. మహేశ్వరం నియోజకవర్గం మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు పసునూరి బిక్షపతి చారి మరియు తులసి ముఖేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో పేద ప్రజల పై పెంచిన ఇంటి పన్నుల భారం తగ్గించాలని డిమాండ్ చేస్తూ మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ఎదుట రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇన్చార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షులు బొక్క నర్సింహారెడ్డి,రాష్ట్ర నాయకులు మాజీ సింగల్ విండో చైర్మన్ కోలన్ శంకర్ రెడ్డి, మహేశ్వరం నియోజకవర్గ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, హాజరై తమ మద్దతును తెలిపారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ పేద, మధ్య తరగతి ప్రజలపై ఇంటి పన్నుల రూపంలో కాంగ్రెస్ ప్రభుత్వం పెను భారం మోపుతుందని ధ్వజమెత్తారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో కూడా పెంచిన పన్నులపై భారతీయ జనతా పార్టీ పోరాటం చేసిందని, అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ కూడా పోరాటం చేసిందని గుర్తు చేశారు. కానీ ఇప్పుడు అదే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 15 నెలలలో అప్పటి బి ఆర్ ఎస్ కంటే అధికంగా పన్నులు వసూలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నియోజకవర్గ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి గారికి పేద ప్రజలపై చిత్తశుద్ధి ఉంటే వెంటనే ప్రజల పక్షాన రోడ్డెక్కి పోరాటం చేయాలని డిమాండ్ చేశారు. చేతనైతే కాంగ్రెస్ ప్రభుత్వం పాతబస్తీలో అధికారులను ఇంటింటికి తిరుగుతూ పన్నులు వసూలు చేసేలా ఆదేశాలు జారీ చేయాలని డిమాండ్ చేశారు. పెంచిన ఆస్తి పన్నును




వెంటనే తగ్గించకపోతే తమ పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మాజీ ఫ్లోర్ లీడర్ కీసర గోవర్ధన్ రెడ్డి.మాజీ అధ్యక్షులు పెండ్యాల నరసింహ, జిల్లా కౌన్సిల్ సభ్యులు కోడూరు సోమేశ్వర్ ,జిల్లా నాయకులు మద్ది సబితా రాజశేఖర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు , ఏ బీమ్ రాజ్,లీలా రవినాయక్, ఇంద్రవత్ రవి నాయక్, కీసర హరినాథ్ రెడ్డి, కీసర కృష్ణారెడ్డి, మోడలా బాలకృష్ణ, చవ్వ శ్రవణ్ కుమార్, గౌరీ శంకర్,అరుణ ప్రభాకర్ రెడ్డి, మల్లేష్ ముదిరాజ్, విజయలక్ష్మి రాజు, మమతా ప్రవీణ్. జ్యోతి కిషోర్, జిల్ల నాయకురాలు లత శ్రీ,,హరిత రెడ్డి. కాసోజు అర్పితా రజిని,బిజెపి సీనియర్ నాయకులు గాజుల మధు, రాజశేఖర్., బుచ్చి రాములు యాదగిరి యాదవ్ , శ్యాంసుందర్, నాగరాజు,ధ్యాసాని తిరుపతిరెడ్డి, కాశీరాం యాదవ్ విక్కీ సాగర్, జగన్ ముదిరాజ్ గోపీనాథ్,సిద్ధల శ్రీనివాస్ శ్రీను నాయక్ , గోలి శ్రీనివాస్ రెడ్డి, జిల్ల నాయకులు, వేణుగోపాల్ రెడ్డి, జిల్లా బీజేవైఎం నాయకులు చింతల రాఘవేందర్ ముదిరాజ్,సత్తయ్య, సుధాకర్ నేత, వేణుగోపాల్ రెడ్డి,కార్తీక్ సాగర్.కొత్త రాజేష్ రెడ్డి, రవీందర్ రెడ్డి, నిఖిల్ సింగ్, మనీష్ ముదిరాజ్ , బిజెపి నాయకులు కార్యకర్తలు,కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చేతనైతే పాతబస్తీలో పన్నులు వసూలు చేయండి

## - పేద ప్రజలపై వేసిన ఇంటి పన్నుల భారం వెంటనే తగ్గించాలి-అందెల శ్రీరాములు యాదవ్






**బాలాపూర్, మార్చి 27 (ప్రజా కలం ప్రతినిధి)**

మహేశ్వరం నియోజకవర్గం మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు బిక్షపతి చారి, ముఖేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో పేద ప్రజల పై పెంచిన ఇంటి పన్నుల భారం తగ్గించాలని డిమాండ్ చేస్తూ మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ఎదుట రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇన్చార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షులు బొక్క నర్సింహారెడ్డి, హాజరై తమ మద్దతును తెలిపారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ పేద, మధ్య తరగతి ప్రజలపై ఇంటి పన్నుల రూపంలో కాంగ్రెస్ ప్రభుత్వం పెను భారం మోపుతుందని ధ్వజమెత్తారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో కూడా పెంచిన పన్నులపై భారతీయ జనతా పార్టీ పోరాటం చేసిందని, అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ కూడా పోరాటం చేసిందని గుర్తు చేశారు. కానీ ఇప్పుడు అదే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 15 నెలలలో అప్పటి బిఆర్ఎస్ కంటే అధికంగా పన్నులు వసూలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నియోజకవర్గ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి కి పేద ప్రజలపై చిత్తశుద్ధి ఉంటే వెంటనే ప్రజల పక్షాన రోడ్డెక్కి పోరాటం చేయాలని డిమాండ్ చేశారు. చేతనైతే కాంగ్రెస్ ప్రభుత్వం పాతబస్తీలో అధికారులను ఇంటింటికి తిరుగుతూ పన్నులు వసూలు చేసేలా ఆదేశాలు జారీ చేయాలని డిమాండ్ చేశారు. పెంచిన ఆస్తి పన్నును వెంటనే తగ్గించకపోతే తమ పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు పెండ్యాల నరసింహ, కీసర గోవర్ధన్ రెడ్డి, నీలా రవి నాయక్, మద్ది సబితా రాజశేఖర్ రెడ్డి, ఇంద్రవత్ రవి నాయక్, కీసర హరినాథ్ రెడ్డి, కీసర కృష్ణారెడ్డి, ఎం బాలకృష్ణ, చవ్వ శ్రవణ్ కుమార్, భీమ్ రాజ్, గౌరీ శంకర్, అనిత ప్రభాకర్ రెడ్డి, మల్లేష్ ముదిరాజ్, విజయలక్ష్మి రాజు, బిజెపి సీనియర్ నాయకులు గాజుల మధు, సోమేశ్వర్, సూల ప్రభాకర్, ధ్యాసాని తిరుపతిరెడ్డి, బీజేవైఎం జిల్లా నాయకులు చింతల రాఘవేందర్ ముదిరాజ్, శ్రీనివాస్ నాయక్, గోలి శ్రీనివాస్ రెడ్డి, బుచ్చి రాములు, విక్కీ సాగర్, సత్తయ్య, సుధాకర్ నేత, కొత్త రాజేష్ రెడ్డి, రవీందర్ రెడ్డి, నిఖిల్ సింగ్, మనీష్ ముదిరాజ్ మరియు కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పాఠశాలలో హైమాస్ట్ వీధి దీపాలను ప్రారంభించిన మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి

**కందుకూరు, మార్చి 27 (ప్రజా కలం ప్రతినిధి)**

కందుకూరు పట్టణం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హైమాస్ట్ (వీధి దీపాలు)ను మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి ప్రారంభించారు.ప్రభుత్వ స్కూల్ విద్యార్థులకు ఆట పాటలు చదువుకునేందుకు రాత్రి వేళ సైతం అందుబాటులో ఉ



ండేలా హైమాస్ట్ లైట్లు ఏర్పాటు చేసినట్లు కేఎల్ఆర్ తెలిపారు. ఈకార్యక్రమంలో కందుకూరు మాజీ జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి మహేశ్వరం నియోజకవర్గం సీనియర్ నాయకులు పిసీసీ మెంబర్ దేపా భాస్కర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ కోరుప్రోలు రాణా ప్రతాప్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ సౌడాప్ వెంకటేష్ గౌడ్ సరికొండ జగన్ సరికొండ పాండు మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు బొమ్మకూరు ప్రశాంత్ కుమార్, కంబాల పల్లి విష్ణు వర్ధన్ రెడ్డి, అందుగుల సత్యనారాయణ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు డిల్లి శ్రీధర్ ముదిరాజ్ బోయపల్లి గోవర్ధన్ రెడ్డి వరుణ్ రెడ్డి ఎగ్గిడి జగదీష్ మొయినొద్దీన్ సూరసాని ప్రతాప్ రెడ్డి గాదె కుమార్ గాడేలా అనిల్, ఎడ్ల కృష్ణా ఎగ్గిడి నర్సింహా కందడి శ్రీశైలం చిందం శ్రీకాంత్,మోటే రమేష్ పాముల కృష్ణ,కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉచిత మజ్జిగను పంపిణీ కేంద్రం ఏర్పాటు

సిద్దిపేట జిల్లా ప్రజాకలం ప్రతినిధి మార్చి 27.

దౌల్తాబాద్ మండల కేంద్రంలో వాసవి క్లబ్ ఆధ్వర్యంలో గురువారం ఉచిత మజ్జిగ పంపిణీ కేంద్రాన్ని ప్రారంభించారు. పట్టణంలోని శివాజీ చౌరస్తా సమీపంలో ఏర్పాటు చేసిన తొలిరోజు ఆర్యవైశ్య సంఘం సభ్యులు మజ్జిగను ప్రజలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో



జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షురాలు అబ్బా అశోక్ మాధవి, పట్టణ అధ్యక్షులు గంప రవి, వాసవి క్లబ్ అధ్యక్షుడు శ్రీరామ్ శ్రీనివాస్, చంద్రమౌళి, అంజయ్య, చంద్రశేఖర్, శ్రీధర్, నవ్య, పద్మ, శ్రీరాం ప్రణవి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి నీ పరిశీలించిన కాయకల్ప బృందం సభ్యులు




**గజ్వేల్:27 మార్చి ( ప్రజా కలం ప్రతినిధి)**

గజ్వేల్ పట్టణంలోని ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలో గురువారం కాయకల్ప పీర్ అసెస్మెంట్ నిర్వహించారు. హైదరాబాద్ గోల్కొండ ప్రభుత్వ దవాఖాన వైద్యులు డాక్టర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాయకల్ప బృందం గజ్వేల్ దవాఖానను పరీక్షించారు. ఈ సందర్భంగా బృందం సభ్యులను ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అన్నపూర్ణ పుష్ప గుచ్చాలు ఇచ్చి స్వాగతం పలికారు. కాయకల్ప సభ్యులు డాక్టర్ శ్రీనివాస్, పద్మావతి, విజేత, పాతిమ, మేరీ సుష్మిత, మనోజ్, లు దవాఖానలోని వివిధ వార్డులు ఆపరేషన్ థియేటర్, లేబర్ రూమ్, స్వచ్ఛత నిర్వహణ, వేస్ట్ మేనేజ్మెంట్ తదితర అంశాలలో దవాఖాలను క్షుణ్ణంగా పరిశీలించి గ్రేడింగ్ చేశారు. నివేదికను ఉన్నతాధికారులకు సమర్పించనున్నారు. అనంతరం వారు ఆసుపత్రి నిర్వహణ తీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తుంది. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అన్నపూర్ణ, అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్.జయ శ్రీ, ఆర్ఎంవో డాక్టర్ రాము,డాక్టర్ త్రివేణి, డ్యూటీ డాక్టర్ శివ ప్రసాద్, డాక్టర్ ప్రణీత, శ్రీనివాస్, నర్సింగ్ సూపరింటెండెంట్ సువర్ణ, స్వరూప రాణి, శ్రీనివాస్, ఇన్ఫెక్షన్ కంట్రోల్ నర్సింగ్ ఆఫీసర్స్ మానిక్య వీణ, మెహరాజ్, కాయకల్ప బృందం సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## చిన్మయి మార్గ రోడ్డు విస్తరణ పేరుతో ఇల్లు కూల్చాలనుకోవడం స్వార్థపరుల కుట్ర మిర్జాల్ గూడ వెల్ఫేర్ అసోసియేషన్

మల్కాజిగిరి,మార్చ్27,(ప్రజా కలం ప్రతినిధి)

ఓ వ్యక్తి కోసం కొందరి ప్రయోజనాల కోసం కాలనీని,బస్తీని స్థానిక నాయకులను బదనాం చేయడం సరైనది కాదని మిర్జాల్ గూడా వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ తెలిపింది.గురువారం అసోసియేషన్ ఆధ్వర్యంలో మిర్జాల్ గూడలో




విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీరామ్ యాదవ్ అనే వ్యక్తి తన వ్యక్తిగత వ్యవహారాల కోసం కాలనీవాసులను స్థానిక కార్పొరేటర్ ను,ఎమ్మెల్యే ను కూడా బదనాం చేయడం సరైనది కాదని కాలనీ రోడ్డు వెడల్పు చేయాలని పేరుతో కాలనీవాసుల ఇండ్లను కూల్చివేయాలని జిహెచ్ఎంసి కి,హైడ్రాకు,సంబంధిత అధికారులకు లేనిపోని ఫిర్యాదులు చేస్తూ కాలనీవాసులను ఇబ్బందులకు గురి చేస్తున్నాడని చెప్పారు. కాలనీవాసులతో కూర్చొని మాట్లాడుకుంటే సద్దు మనిగే వ్యవహారాలకు నాయకులు కానీ కొందరు వ్యక్తులను,అధికారులను బలి చేయడం మంచిది కాదన్నారు. కాలనీలో వరద నీరు చేరుతుంది దానికి పరిష్కారం వెతకాలి కానీ వేరే వాళ్ళ ఇళ్లను కూల్చాలి అని ఆ వ్యక్తి వ్యవహరించే తీరు బాగోలేదన్నారు.అధికారులు నాయకులు కాలనీవాసుల రోడ్డు సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. మేము ఏ పార్టీకో ఏ నాయకులకు సంబంధించిన వ్యక్తులం కాదని సామాన్య ప్రజలమని చెప్పారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు దీన్ దయాల్ రామచంద్రన్,ఉపాధ్యక్షులు జి శ్రీధర్,రమేష్,ప్రధాన కార్యదర్శి జిపి శ్రీకాంత్, జెయింట్ సెక్రెటరీ ఏవి యువరాజ్,మూర్తి,ఈశ్వరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వాసవి ఆర్యవైశ్య సంఘం నూతన కమిటీ ఎన్నిక

మల్కాజిగిరి,మార్చ్27(ప్రజా కలం ప్రతినిధి):

నాచారం శ్రీ వాసవి ఆర్యవైశ్య సంఘం నూతన కమిటీ ఏర్పాటు అయ్యింది.శ్రీ వాసవి ఆర్యవైశ్య సంఘం గౌరవ అధ్యక్షుడు శింగిరికొండ నరసింహ అధ్వర్యంలో అధ్యక్షుడిగా శ్రీరామ్ (బండల)సత్యనారాయణను ఆర్యవైశ్య సంఘం సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జనరల్ సెక్రటరీగా బొగ్గారపు రమేష్,కోశాధికారిగా ఏగిన భాస్కర్,ఉపాధ్యక్షుడుగా పుల్లూరి లక్ష్మణ్, జాయింట్ సెక్రటరీగా గుండా మహేశ్వర మూర్తి,అడిషనల్ జాయింట్ సెక్రటరీ ఎలిశాల లింగం, ముఖ్య సలహాదారులుగా డా. రమేష్,సకినాల రమేష్, బెలిదే బాలకృష్ణ,బచ్చు మోహన్,దారం శ్రీశైలం లను ఎన్నుకోగా సభ్యులు గా గంప చంద్ర శేఖర్,గోవింద సురేష్, నీలా



సంతోష్,నల్లూరి సూర్యనారాయణ,గుజ్జా శశికాంత్,గౌరీశెట్టి నరేందర్, కాల్వ సంగమేశ్వర,పసుమతి రవి కుమార్,శ్రీకాకుళ శ్రవణ్ కుమార్,కొత్తమాసు శ్రీనివాస్, భీమవరపు సందీప్,కూకట్ల అనిల్ కుమార్ లు ఎన్నికయ్యారు. పిఆర్వో గా ఆకుతోట హరీష్ నియమితులయ్యారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు సత్యనారాయణ మాట్లాడుతూ సంఘం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని,ప్రతి ఒక్కరూ సంఘం అభివృద్ధికి సహకరించాలని తెలిపారు. ఉగాది పండుగ పురస్కరించుకొని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నాచారం మహంకాళి దేవాలయం లో ప్రధాన అర్చకులు వేదపండితులు వేదాంతం నరసింహమూర్తి చే పంచాంగ శ్రవణం ఏర్పాటు చేయడంతో పాటు పంచాంగాలు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో నాచారం ఆర్యవైశ్య సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## రంగోత్సవ్ సెలబ్రేషన్ లో జిడిఆర్ హై స్కూల్ నుండి ఏడుగురు విద్యార్థుల ప్రతిభ

### - ఇంటర్నేషనల్ లెవెల్ ఆర్ట్ కాంపిటీషన్ లో విజేతలకు ట్రోఫీలు, మెడల్స్, బహుమతులు అందజేత




**గజ్వేల్:27 మార్చి 2025 ( ప్రజా కలం ప్రతినిధి)**

గజ్వేల్ పట్టణ కేంద్రంలో జిడిఆర్ హై స్కూల్ లో ముంబాయి ఆర్గనైజేషన్ రంగోత్సవ్ ఇంటర్నేషనల్ లెవెల్ ఆర్ట్ కాంపిటీషన్ విజేతలకు ట్రోఫీలు, మెడల్స్, బహుమతులు అందజేశారు. జిడిఆర్ హైస్కూల్ వ్యవస్థాపకులు నరసింహారెడ్డి విజయలక్ష్మి, ప్రిన్సిపల్ శిల్పారెడ్డి, కరస్పాండెంట్ మనోజ్ కుమార్ రెడ్డి, ఆర్ట్ టీచర్స్ మాధవి, సావిత మాట్లాడుతూ గత నెల ఫిబ్రవరి 3న రంగోత్సవ కాంపిటీషన్ లో 69 మంది విద్యార్థులు పాల్గొన్నారు విద్యార్థులు ఎంచుకున్న కలరింగ్, హ్యాండ్ రైటింగ్, కాలేజ్ మేకింగ్, కార్టూన్ మేకింగ్, తంబు ప్రింటింగ్, టాటో మేకింగ్, స్కెచ్చింగ్, కారికేచర్. ముంబాయి ఆర్గనైజేషన్ రంగోత్సవ్ ఇంటర్నేషనల్ లెవెల్ ఆర్ట్ కాంపిటీషన్ వారు నిర్వహించారని అన్నారు. విద్యార్థులు వేసిన వేసిన ప్రతిభను గుర్తించి మా జి డి ఆర్ స్కూల్ నుండి 69 విద్యార్థుల్లో బెస్ట్ 7 విద్యార్థులు గెలుపొందారు. వారిలో ఎనిమిదవ తరగతి తవుడ అక్షర శ్రీ హ్యాండ్ రైటింగ్ లో ట్రోఫీ విత్ ల్యాప్ టాప్ ఫస్ట్ ప్రైజ్, ఒకటవ తరగతి గూడూరి రుత్విక్ కలర్ కాంపిటీషన్ లో ట్రోఫీ విత్ మల్టీ కలర్స్ ఎల్ సి డి రైటింగ్ ప్యాడు సెకండ్ ప్రైజ్, 6వ తరగతి కే. మనోజ్ ట్రోఫీ విత్ బోట్ ఎక్స్‌టెండ్ స్మార్ట్ వాచ్ త్రాడ్, 2వ తరగతి ఏ. వరుణ్ తేజ్ ట్రోఫీ విత్ బోట్ ఎక్స్‌టెండ్ స్మార్ట్ వాచ్ ఫోర్త్, యూకేజీ యు. నోమిక ట్రోఫీ విత్ జి శపెడ్ ఎల్ఈడి ల్యాంప్ ఫిఫ్త్, నాల్గవ తరగతి ఎన్. శ్రీహన్ ది ఎసెట్టిక్ పెర్ఫార్మర్ అవార్డ్ పోర్టబుల్ బ్లూటూత్ స్పీకర్ సిక్స్త్ ప్రైజ్ వీరందరూ కలర్ కాంపిటీషన్లో, 8వ తరగతి బి ప్రసన్న స్కెచ్చింగ్ లో ద క్రియేటివ్ ఆర్టిస్ట్ అవార్డ్స్ తో పాటు హెచ్ డి డిజిటల్ కెమెరా విత్ మెడల్ అందుకున్నారు. మిగతా విద్యార్థులకు స్పెక్టాకులర్ పెర్ఫార్మర్ అవార్డ్ అందజేశారు. విద్యార్థులు చదువుతో పాటు వారిలో దాగున్న ప్రతిభను బయటికి తీయడానికి ఇది చక్కటి వేదిక అని అన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ ఈ పాఠశాల యజమాన్యానికి, టీచర్స్ అందరికీ ధన్యవాదాలు తెలిపారు. విద్యార్థులకు మంచి విద్యతోపాటు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తూ విద్యార్థుల్లో దాగున్న ప్రతిభ కళా నైపుణ్యాలను గుర్తించి వారినీ ప్రోత్సహించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులకు భవిష్యత్తులో ఇలాంటివి చాలా ఉపయోగపడి వారి ఉజ్వల భవిష్యత్తుకు ఉపయోగపడతాయని అన్నారు. ఇలాంటి మంచి మంచి కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది.

## ప్రవీణ్ పగడాల భౌతికకాయానికి నివాళులర్పించిన మైనంపల్లి

మల్కాజిగిరి,మార్చి 27(ప్రజా కలం ప్రతినిధి)

సికింద్రాబాద్ సెంటనరీ బాప్టిస్ట్ చర్చిలో పాస్టర్ ప్రవీణ్ పగడాల భౌతికకాయానికి మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు కాంగ్రెస్ నాయకులతో కలిసి వెళ్లి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి ఈ విషయాన్ని తీసుకువెళ్లి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో మాట్లాడించి మరణం వెనుక ఉన్న విషయాల పైన పూర్తి విచారణ జరిపించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్, వెంకటేష్ యాదవ్,స్వీటీ సంజీవరావు,బాబు, సత్యనారాయణ,గుండా నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.



## నిరుపేద కుటుంబాలకు రంజాన్ పండుగ సామాగ్రి అందజేత

సిద్దిపేట జిల్లా ప్రజాకలం ప్రతినిధి మార్చి 27.

రాయపోల్ మండల పరిధిలోని సయ్యద్ నగర్ గ్రామంలో వితంతువు పేదలకు రంజాన్ పండుగ సందర్భంగా ఉమ్మడి మండలాల మాజీ మైనారిటీ అధ్యక్షులు ఎండి జహంగీర్ వంట సామాగ్రిని పంపిణీ చేయడం జరిగింది అని అన్నారు. ఇఫ్తార్ కోసం పండ్ల పంపిణీ కూడా చేయడం జరిగింది. తనకు తోచినంత పేద ప్రజలకు సహాయం చేయాలని ఉద్దేశంతో పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఇలాగే ఇంకా గ్రామాలలో చాలామంది పేదలు ఉన్నారని వారు కూడా తోచినంత సహాయం చేస్తానని వారికి తోడ్పాటు అందించే విధంగా కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, సయ్యద్ బాబు, షాదుల్ తదితరులు పాల్గొన్నారు.



# అసైన్ భూమిలో అక్రమ నిర్మాణం

## - మంభోజిపల్లిలో అవినీతి హవా!
## - సర్పంచ్ లేక పంచాయతీ సెక్రటరీదే హవా

**మెదక్ మార్చి 27 (ప్రజా కలం ప్రతినిధి)**
అసైన్ భూమిలో అక్రమ నిర్మాణం జరుగుతుంది. మెదక్ జిల్లా మెదక్ మండలం మంభోజిపల్లిలో అవినీతి కొట్టొచ్చినట్టు కనిపిస్తుంది. గ్రామంలో సర్పంచ్ లేక పంచాయతీ సెక్రటరీదే హవా నడుస్తుంది. మంభోజిపల్లిలో హైవే 765డీ పక్కన వందలాది గజాల్లో భారీ భవనాల నిర్మాణం కొనసాగుతోంది. ప్రభుత్వానికి చెందిన అసైన్ భూముల్లో రియల్ వ్యాపారులు అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్నారు. నిజాం షుగర్ ఫ్యాక్టరీ పక్కన ఉన్న సర్వే నెంబర్ 368 లో ఈ నిర్మాణాలు బహిర్గతమవు తున్నాయి. ఈ భూముల్లో అక్రమ నిర్మాణం జరుగుతున్న అధికారులు మాత్రం చోద్యం చూసినట్టు చూస్తున్నారు. అధికారుల వైఖరికి ప్రజలలో ఆగ్రహాన్ని రేకెత్తిస్తోంది.

**గ్రామ కార్యదర్శి పై సీరియస్ ఆరోపణలు!**
ప్రభుత్వ ఆస్తులను కాపాడాల్సిన బాధ్యత కలిగిన మంభోజిపల్లి గ్రామ కార్యదర్శి రియల్ వ్యాపారులకు తొత్తుగా వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. లక్షల రూపాయల లావాదేవీలు చేసి, అక్రమ నిర్మాణాలకు సహకరించడమే కాక, తన అధికారంతో ప్రజల శ్రేయస్సును దెబ్బతీశాడని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**స్థానికుల ఆవేదన – అధికారుల నిర్లక్ష్యం.!**
ప్రజలు పెద్ద ఎత్తున ఈ అక్రమ నిర్మాణాలపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎక్కడ చూసినా నిర్మాణాలు, ప్రభుత్వ భూముల్లో పెద్ద స్థాయిలో కోతలు, పన్నాగాలు కనపడుతున్నాయి. గ్రామానికి చెందిన అసైన్ భూములు పూర్తిగా ఆక్రమణలకు గురవుతుండగా, గ్రామ కార్యదర్శి తగిన చర్యలు తీసుకోవడంలో విఫలమవుతున్నారు. ఈ పంచాయతీ కార్యదర్శిపై చర్యలు తీసుకుని సస్పెండ్ చేయాలంటూ స్థానికులు కోరుతున్నారు.

**ప్రజాకలం ప్రతినిధికి విశ్వసనీయ సమాచారం ప్రకారం**
ఈ అక్రమ నిర్మాణాలకు సంబంధించి సంబంధిత అధికారులను విచారణకు డిమాండ్ చేస్తున్నారు. అధికారులు వెంటనే స్పందించి, మంభోజిపల్లిలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలను అరికట్టకపోతే, ప్రజా ఉద్యమాలు ఇంకా తీవ్రరూపం దాల్చే అవకాశం ఉంది. గ్రామస్థులు ప్రభుత్వానికి, సబ్ కలెక్టర్ కార్యాలయానికి పిలుపునిస్తూ తమ ఆవేదన తెలియజేస్తున్నారు.

**తక్షణ చర్యలు తీసుకోవాలి!**
ఈ అక్రమ నిర్మాణాలపై వెంటనే చర్యలు నిలిపివేసి, సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

ప్రభుత్వ భూముల ను రక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, గ్రామ కార్యదర్శి అవినీతి వ్యవహారాలు భవిష్యత్తు తరాల హక్కులను మింగేస్తాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ అక్రమాలను ప్రజాకలం దినపత్రికలో మరింతగా వెలుగులోకి తీసుకొస్తూ, న్యాయం కోసం నిలబడతాం.

**ప్రజాకలం ప్రతినిధికి విశ్వసనీయ సమాచారం ప్రకారం**
ఈ అక్రమ నిర్మాణాలకు సంబం ధించి సంబంధిత అధికారులను విచారణకు డిమాండ్ చేస్తున్నారు. అధికారులు వెంటనే స్పందించి, మంభోజిపల్లిలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలను అరికట్టకపోతే, ప్రజా ఉద్యమాలు ఇంకా తీవ్రరూపం దాల్చే అవకాశం ఉంది. గ్రామస్థులు ప్రభుత్వానికి, సబ్ కలెక్టర్ కార్యాల యానికి పిలుపునిస్తూ తమ ఆవేదన తెలియజేస్తు న్నారు.






# చెరువులను కుంటలను కబ్జా చేస్తే కఠిన చర్యలు

### స్మశాన వాటికలో ప్రచారం హెూర్డింగ్ లు పెడితే కఠిన చర్యలు
### శంషాబాద్ మున్సిపల్ తోండుపల్లి లో పర్యటించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్



**శంషాబాద్, మార్చి 27 (ప్రజా కలం ప్రతినిధి)**
చెరువులను కుంటలను కబ్జా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హైడ్రా కమిషనర్ రంగనాథ్ అన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని తోండుపల్లి లో హైడ్రా కమిషనర్ రంగనాథ్ పర్యటించారు. తోండుపల్లి లోని సర్వేనెంబర్ 108 రెండున్నర గల ప్రభుత్వ భూమిని గుర్తుతెలియని వ్యక్తులు కబ్జా చేసి అక్రమ లేఅవుట్ వెంచర్ చేస్తుండడంతో, ప్రభుత్వ భూమిలో అక్రమ లేఔట్ చేసిన వారిపై కఠిన చర్యలు తప్పవని క్రిమినల్ కేస్ చేస్తామని హెచ్చరించారు. ఇలాంటి ప్రభుత్వ భూములపై కబ్జా చేసే ఊరుకునే ప్రసక్తి లేదని సూచించారు. గొల్లపల్లి వెళ్లే రోడ్డు ప్రక్కల ఉన్న స్మశానంలో అక్రమ బోర్డింగ్ కూడా తొలగిస్తామని అన్నారు. గతంలో కూడా శంషాబాద్ మున్సిపాలిటీలో కొన్ని ప్రభుత్వ భూములకు పర్యవేక్షించామని వాటిపై కూడా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఎవరైనా సరే ప్రభుత్వ స్థలాలు పార్కులు కుంటలు చెరువులు కబ్జా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హైడ్రా కమిషనర్ రంగనాథ్ అన్నారు.

# అక్రమ నిర్మాణాలకు అడ్డాగా గొల్లపల్లి

### 111 జీవోకు విరుద్ధంగా అక్రమ నిర్మాణాలు
### యదేచ్ఛగా అక్రమ నిర్మాణాలు పట్టించుకోని శంషాబాద్ మున్సిపల్
### అక్రమ నిర్మాణాలు మున్సిపల్ కమిషనర్ టిపిఓకు పంపించడం లేదా
### అక్రమ నిర్మాణాలపై కన్నెత్తి చూడని మున్సిపల్ అధికారులు



**శంషాబాద్, మార్చి 27 (ప్రజా కలం ప్రతినిధి)**
రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మున్సిపల్ గొల్లపల్లి లో యదేచ్ఛగా అక్రమ నిర్మాణాలు జరుగుతున్న శంషాబాద్ మున్సిపల్ అధికారులు టిపిఓ సిబ్బంది పట్టించుకోవడం లేదని స్థానిక ప్రజలు వాపోతున్నారు. 111 జీవోకు విరుద్ధంగా అక్రమ నిర్మాణాలు జరుగుతున్న మున్సిపల్ అధికారులు పట్టించుకోవడంలేదని స్థానిక ప్రజల ఆరోపిస్తున్నారు. 111 జీవోలో ఎలాంటి అక్రమ నిర్మాణాలు చేపట్టడానికి వీల్లేదని నిబంధనలో ఉన్న నిబంధనలకు విరుద్ధంగా అక్రమ నిర్మాణాలు జోరుగా కొనసాగుతున్న మున్సిపల్ అధికారులు సిబ్బంది అటువైపు కన్నెత్తి చూడడం లేదని పెద్ద ఎత్తున ఆరోపణలు వస్తున్నాయని ఆయన మున్సిపల్ అధికారులు పట్టించుకోవడంలేదని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు.

గొల్లపల్లి గ్రామానికి వచ్చే ముందు సమీపంలో ప్రధాన రహదారి దగ్గర జోరుగా అక్రమ నిర్మాణాలు జరుగుతున్న మున్సిపల్ అధికారులు పాటించుకోవడం పేదల స్థానిక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే మున్సిపల్ అధికారులు వెంటనే జోక్యం చేసుకొని అక్రమ నిర్మాణాలపై చర్యలు చేపట్టాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# మల్కాజిగిరిలో జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ కార్యక్రమం




**మల్కాజిగిరి,మార్చి27,(ప్రజా కలం ప్రతినిధి)**
కాంగ్రెస్ పార్టీ నిర్వహిస్తున్న జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ కార్యక్రమం మల్కాజిగిరి ఆనంద్ బాగ్ కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో గురువారం జరిగింది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనమ్పల్లి హనుమంతరావు, రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ ఎం ఎ ఫహీం,చైర్మన్ పిసిసి జనరల్ సెక్రెటరీ భాస్కర్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమం ఉద్దేశం దేశ కాంగ్రెస్ పార్టీకి అధ్యక్షుడిగా మహాత్మా గాంధీ బాధ్యతలు చేపట్టి వంద సంవత్సరాలు అవుతున్న సందర్భంగా వారు ప్రజల కోసం దేశం కోసం అవలంభించిన విధానాలను, అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించి బడుగు బలహీన వర్గాలతో పాటు అణగారిన వర్గాలకు దేశానికి అందించిన విషయాలను,రాజ్యాంగాన్ని దేశంలో అమరపరుస్తున్న విధానం అమరుపరచాల్సిన విషయాలపై సంవిధాన్ ల ద్వారా ప్రజలను జాగరుకులను చేయడం కోసం అన్నారు. కాంగ్రెస్ పార్టీ యొక్క ఉద్దేశాలు ప్రజల కోసం చేసే పనులు అభివృద్ధి పలు అంశాలను కూడా ఈ కార్యక్రమంలో వివరిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ లు వై ప్రేమ్ కుమార్,జితేంద్ర నాథ్, నాయకులు అశోక్ రెడ్డి,బి కే శ్రీనివాస్,గుండా నిరంజన్, రామదాసు సంతోష్,బాబు, సత్యనారాయణ,సంపత్, కుమార్ గౌడ్,వినోద్ యాదవ్, ఉమేష్ సింగ్,పార్థసారధి, లాస్య,లక్ష్మి,రోజారమణి తదితరులు పాల్గొన్నారు.

# విలేకరిపై దాడి చేసిన మాఫియా పై కఠిన చర్యలు తీసుకోవాలి

### సంగారెడ్డి డిఎస్పి కి వినతి పత్రం
### టీయూడబ్లుజె (హెచ్) తెంజు రాష్ట్ర అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి డిమాండ్

**ప్రజా కలం ప్రతినిధి సంగారెడ్డి అందోల్ మార్చి 27 :**
అక్రమ బియ్యం మాఫియా జోగిపేట సాక్షి మీడియా విలేఖరి పై దాడి చేయడం హేయమైన చర్య అని, ఈ దుర్ఘటన జర్నలిజంపై గొడ్డలి వేటని టి యూ డబ్ల్యూ జె (హెచ్ ) తెంజు రాష్ట్ర అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, తెంజు ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు జిల్లా యోగానంద రెడ్డి అన్నారు. గురువారం నాడు సంగారెడ్డి లోని డిఎస్పీ కార్యాలయంలో డిఎస్పి సత్తయ్య కు అందోల్ జర్నలిస్టుపై జరిగిన హత్యాయత్నం చేసిన నిధులపై చర్యలు తీసుకోవాలని ఆందోల్ జర్నలిస్టుల బృందంతో వినతి పత్రం అందజేశారు. గురువారం నాడు ఆందోల్ మండలం సంగుపేట శివారులో రేషన్ బియ్యాన్ని అక్రమంగా బులోరా వాహనంలో యదేచ్ఛగా తరలిస్తున్న దృశ్యాన్ని ఆందోల్ సాక్షి విలేఖరి, వి6 విలేకరి అనిల్ చారి లు చిత్రీకరిస్తుండగా అక్కడికి బియ్యం మాఫియా గుండాలు దానిష్ పటేల్, ఎండి షకిల్, పుట్నాల ఆశం, ఇలియాస్ అనే వ్యక్తులు కార్లో వచ్చి అందులో ఉన్న లాఠీలతో విలేకరిపై మూకుమ్మడి దాడి చేశారని, విచక్షణారహితంగా కొట్టడంతో విలేకరి ఎడమ చెయ్యి విరిగిపోయిందని, ఈ విషయం ఎక్కడైనా చెబితే చంపేస్తామంటూ బెదిరిస్తూ గుండాయిజం ఎలా ఇస్తున్నారని, వారిపై అత్యాయత్నం కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని విలేకరుల బృందం వినతిపత్రంలో డిమాండ్ చేశారు. దీనిపై డిఎస్పి సత్తయ్య గౌడ్ సానుకూలంగా స్పందించి నిందితులపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జోగిపేట విలేకరులు పడిగేల భగత్, హెచ్ ప్రదీప్ గౌడ్, సంజీవ్ కుమార్, కాశీనాథ్, శివ రత్నం, అనిల్ చారి, దిగంబర్, సందీప్ కుమార్, రాజు, మధు, మాల మహానాడు జిల్లా అధ్యక్షులు ఆందోల్ మల్లేశం, దళిత సంఘాల నాయకులు జంగం మహేష్ మొగులయ్య కరుణాకర్, దుర్గయ్య, తదితరులు పాల్గొన్నారు.




# ప్రభుత్వ కాలేజీ స్థలాన్ని కబ్జా చేసే కుట్ర

### - ప్రభుత్వ జూనియర్ కాలేజి కి దారి లేక విద్యార్థుల ఇబ్బందులు
### - కాలేజీ చుట్టు ప్రహరీ గోడ ను నిర్మించాలి
### - ప్రభుత్వ కాలేజీ ని పట్టించుకునే వారే లేరా
### - బీజేపీ యువ మోర్చా మహేశ్వరం మండల అధ్యక్షుడు వనంపల్లి శ్రవణ్

**మహేశ్వరం మార్చి 27 (ప్రజా కలం ప్రతినిధి)**
ప్రభుత్వ కాలేజీ స్థలాన్ని కబ్జా చేసే కుట్ర జరుగుతుందని బీజేపీ యువ మోర్చా మహేశ్వరం మండల అధ్యక్షుడు వనంపల్లి శ్రవణ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహేశ్వరం జూనియర్ కాలేజీ కి గత 15 సంవత్సరాలుగా దారి లేక అవస్థలు ఉన్న ఈ స్థలాన్ని కొందరు ప్రైవేట్ వ్యక్తులు కాలేజీ స్థలంలోకి జరిగి నూతన నిర్మాణాలు చేపట్టడం జరుగుతుంది. ఇప్పటికీ రెండుసార్లు ప్రహరీ గోడకు నిధులు మంజూరు అయినా స్థల వివాదాల కారణంగా రద్దవ్వడం జరిగిందని కావున వెంటనే ఎమ్మార్వో జోక్యం చేసుకొని

ఈ స్థలాన్ని సర్వే చేసి హద్దులు చూపించి కాలేజీ స్థలాన్ని కాపాడాల్సిందిగా కోరారు. అదేవిధంగా ఎంపీడీవో పంచాయతీ సెక్రెటరీ అందరూ కలిగేసుకొని నూతన నిర్మాణాన్ని నిలిపివేసి కాలేజీ ప్రహవారి గోడకు సంబంధించినటువంటి నిధులు వెంటనే ఎమ్మెల్యే మంజూరు చేయాల్సిందిగా భారతీయ జనతా పార్టీ తరఫున డిమాండ్ చేస్తూ మహేశ్వరం జూనియర్ కాలేజ్ కి న్యాయం చేస్తారని కోరారు.





Corporate .Office :1-7-511/4, Gemini Colony, Near Pochamma Temple, Zamistanpur, HYDERABAD, TELANGANA, 500020 Cell: 9010972526

Printed, Published and owned by **Kalakonda Ramakrishna**, Printed at M/s. Swetha Offset Printers, H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State and Published from H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State, Editor: **Kalakonda Ramakrishna**, RNI. Regn.No. TELTEL/2010/33275, Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com